
పెద్దపల్లి టౌన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జూలపల్లి : నమూనా ఈవీఎంతో ఓటు అభ్యర్థిస్తున్న రఘువీర్‌సింగ్, నాయకులు


సుల్తానాబాద్: ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

# దాసరిని మరోసారి ఆశీర్వదించండి

- పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి
- జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


పెద్దపల్లి : నమూనా ఈవీఎంతో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లి, నవంబర్22: అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి తరఫున పట్టణంలోని 26, 27 వార్డుల్లో బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే చేసిన కృషిని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి రూపు రేఖలు మారాయన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. 35వ వార్డులో కౌన్సిలర్ దేవ నంది రమాదేవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వునుకొండ సుజాత సునీల్, బీఆర్ఎస్ నాయకులు నవీన్, రాజు పాల్గొన్నారు.

**కారు గుర్తును మరువద్దు**

పెద్దపల్లి టౌన్, నవంబర్ 22: పట్టణంలోని 3,11వ, వార్డుల్లో కౌన్సిలర్లు పస్తం హనుమంతు, పూదరి చంద్రశేఖర్ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నమూనా ఈవీఎంలో కారు గుర్తు 3 నంబర్‌పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**బీఆర్ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి**

ఓదెల, నవంబర్ 22: రాష్ట్రంలో, పెద్దపల్లి లో బీఆర్ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సతీమణి పుష్పలతారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మడక గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఆమె వెంట ఎంపీపీ కునారపు రేణుకాదేవి, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్ మ్యాడగోని భాగ్యమ్మ-కొమురయ్య, ఎంపీటీసీ నోముల పద్మావతి-ఇంద్రారెడ్డి, నాయకులు గొర్ల కుమార్, నంద క్రాంతి కుమార్, గోసిక లింగమూర్తి, నరేశ్, మ్యాకల శివ, కుమార్, జగదీశ్వర్, నర్సింహరెడ్డి, సదారెడ్డి, రాకేశ్, నవీన్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**కారుగుర్తుకు ఓటెయ్యండి**

ఎలిగేడు, నవంబర్ 22: మండలంలోని లాలపల్లి గ్రామంలో బద్దం తిరుపతిరెడ్డి, బాసంపెల్లి రాజేశం ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్డ్డిని గెలిపించాలని కోరారు. నారాయణపల్లిలో సర్పంచ్ మాడ కొండాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ సబ్బు శ్రీధర్, నర్సాపూర్‌లో సర్పంచ్ తంగెళ్ల స్వప్న-కుమారస్వామి యాదవ్, ముప్పిరితోటలో సర్పంచ్ పెద్ది అయిలయ్య, రాములు, ర్యాకల్‌దేవ్‌పల్లిలో చిలుముల సౌమ్య, ఆమె తండ్రి లక్ష్మణ్, గోపు విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కోతిరెడ్డి ప్రేమలత-కమలాకర్‌రెడ్డి ప్రచాం చేశారు.

**పెద్దాపూర్‌లో..**

జూలపల్లి, నవంబర్ 22 : దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పెద్దాపూర్‌లో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ప్రచారం చేశారు. నాయకులు పూరెల్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్, కొండపెల్లి కృష్ణమూర్తి, మద్దెల స్వామి, గడ్డమీది శ్రీనివాస్, ఉయ్యాల వెంకటేశ్, జేకే శేఖర్, సంకెండ్ల లక్ష్మణ్, సీపెల్లి అంజయ్య, మద్దెల నరేశ్, బుర్ర శంంకర్, బుర్ర మహేశ్, కంకణాల వెంకటేశ్, కల్లెపెల్లి అంజయ్య, గుండు చంద్రమౌళి పాల్గొన్నారు.

**సుల్తానాబాద్‌లో..**

సుల్తానాబాద్, నవంబర్ 22 : పట్టణంలోని శాస్త్రీనగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతా రమేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, కౌన్సిలర్లు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, పారుపెల్లి జ్ఞానేశ్వరి, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మీ, అనుమాల అరుణబాపురావు, రెవెల్లి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, నాయకులు తిప్పారపు దయాకర్, పల్ల సురేష్, గొట్టం మహేష్, అడేపు అంబదాసు, పెగడ పరుశరాములు, ఎల్‌రావు, బండ తిరుపతి, కనవేణి సతీష్, బైరగోని ప్రభా కర్, బండి సంపత్, వాహిద్, రఫీక్, వెయికండ్ల నరేందర్, కనకభూషణం, కొయ్యడ రమేశ్ తదితరులున్నారు.

**మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలి**

ఓదెల, నవంబర్ 22: బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలని తెలంగాణ రైతు హక్కుల సాధన రాష్ట్ర కార్యదర్శి బియ్యపు శంకర్‌యాదవ్ కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాలన స్థిరంగా ఉండదన్నారు. సుస్థిర పాలనను అందించే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.


ఎలిగేడు : ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పెద్దపల్లి : మ్యానిఫెస్టో కరపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సన్నాహాలు

సుల్తానాబాద్, నవంబర్ 22 : సుల్తానాబాద్‌లో మరోసారి రాష్ట్రస్థాయి జూడో పోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీవాణి జూనియర్ కళాశాలలో పోటీలు నిర్వహించేందుకు వేదికను జూడో సంఘం రాష్ట్ర కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, జిల్లా సంఘం కార్యదర్శి సిలివేరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి మాట్లాడారు. డిసెంబర్‌లో సబ్-జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందుకు ఏర్పాట్లను చేసేందుకు వేదికను పరిశీలించామని చెప్పారు. ఈ పోటీలకు అన్ని జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు, రెఫరీలు హాజరవుతారని తెలిపారు. ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, రాష్ట్ర బేస్‌బాల్ సంఘం సంయుక్త కార్యదర్శి ఎండీ యూనిస్ పాషా, క్రీడా పాఠశాల జూడో కోచ్ బీ సాయిరాంయాదవ్, ఖోఖో క్రీడాకారుడు జీ శ్రీనివాస్ ఉన్నారు.

## వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దనే ఓటు

సుల్తానాబాద్/ఓదెల, నవంబర్ 22 : భారత ఎన్నికల సంఘం మొదటిసారిగా వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించిందని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. పూసాల, శాస్త్రీనగర్, ఆరెపల్లి, సుల్తానా బాద్‌తో పాటు పలు గ్రామాల్లో పలువురు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటరు గోప్యతను పాటించే విధంగా అన్నీ చర్యలు తీసుకున్నామన్నారు. ఓదెల మండలంలోనూ పలువురు ఇంటి నుంచి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మంథని, నవంబర్ 22: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇంటి వద్ద నుంచే 53 మంది వృద్ధులు, వికలాంగులు ఫారం-12డీ ద్వారా పోస్టల్ బ్యాలెట్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆర్‌వో హనుమా నాయక్ తెలిపారు. మంథని, ముత్తారం, పాలకుర్తి, కమాన్‌పూర్ రామగిరిలో పలువురు వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆరో హనుమా నాయక్ తెలిపారు.

## పోలింగ్ నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇచ్చాం

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, నవంబర్22: జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇచ్చి, సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ వ్యాస్ బుధవారం జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 7 .11 లక్షల ఓటర్ల లో ఇప్పటి వరకు 5 .73 లక్షల ఓటర్లకు ఓటర్ చీటిలను పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన ఓటర్లకు త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 98,348 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటి వరకు 72, 753 ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. 14,962 ఓటరు గుర్తింపు కార్డులు నేడు జిల్లాకు చేరుకోనున్నాయన్నారు. ఈనెల 27లోగా పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మూడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో రెండు బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తున్నామని, రెండో బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని వివరించారు. ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ ఈనెల 24 లోగా పూర్తి చేస్తామన్నారు. పెద్దపల్లిలో ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, నేటి నుంచి రామగుండం, మంథనిలో సైతం ఇంటి వద్ద నుంచి ఓట్ల సేకరణ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని రెండు రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో 21 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని తెలిపారు. వీసీలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Cheenu Anusha, W/o ANJANEYULU, Age: 35 yrs, Occ: Business, H.No. 4-21, DONGATHURTHI, Mdl: DHARMARAM, Dist: PEDDAAPALLI, బందంపల్లి, H/o పెద్దపల్లి నగరము కోడ్ నెంబర్ 2016012 యందలి సర్వే నెం. 56, ప్లాట్ నెం. 7, విస్తీర్ణము: 200.00 చదరపు గజములు సరియగు 167.22 చదరపు మీటర్లు గల ఖాళీ నివేశన స్థలమునకు ప్లాన్ జతపరిచిన ప్రకారం హద్దులు: లో కల ఈ హద్దులు.

తూర్పు : చేని రాజేశం గారి ఖాళీస్థలము, ప్లాట్ నెం. 8
పడమర : సిహెచ్. శ్రీనివాస్ గారి ఖాళీస్థలము, ప్లాట్ నెం. 2 మరియు ఇతరుల ఖాళీస్థలము
ఉత్తరం : 21 ఫీట్ల వెడల్పు గల రోడ్
దక్షిణం : ఎస్.ఆర్.ఎస్.పి కాలువ మరియు ప్రభుత్వ భూమి

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (4) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి, కరీంనగర్
సెల్: 9849331558